మెదక్ సీఎస్ఐ పాస్‌నేట్‌లో
సంపత్ ప్యానెల్ విజయం!
● 20 మంది సభ్యులకు 13 మంది గెలుపు
● మూడేళ్ల పాటు పదవిలో
కొనసాగనున్న నూతన కమిటీ 7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 సిద్దిపేట
సోమవారం 10 నవంబరు 2025



ప్రతిపాదనలతో సరి

● అమలుకాని దశాబ్ద కాలం నాటి హామీ!
● పదేళ్లుగా నెరవేరని దుబ్బాక రింగ్‌రోడ్డు, నాలుగు లేన్ల రహదారి కల
● నీటిమూటగా సీఎంలిద్దరి హామీలు



దుబ్బాక రహదారుల విస్తరణకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ మ్యాప్

దుబ్బాక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీకి మణిహారంగా ఏర్పాటు చేయాలనుకున్న మాస్టర్‌ప్లాన్ దశాబ్దకాలంగా కేవలం ప్రతిపాదనలకే పరిమితమైంది. గతంలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరలేదు. ప్రస్తుత ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే అవకాశాలు కూడా తక్కువగా ఉండటంతో మాస్టర్‌ప్లాన్ అటకెక్కింది. చేయాలనుకున్న విస్తరణ పనులు, రింగ్‌రోడ్డు పనులు అసంపూర్తిగా వదిలేయడంతో దుబ్బాక అభివృద్ధి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.

2015లో సీఎం కేసీఆర్ దుబ్బాక పర్యటనలో హామీ ఇచ్చారు. అప్పటి నుంచి ఏడేళ్లుగా మాస్టర్‌ప్లాన్‌ను మార్చుకుంటూ, కేవలం కాగితాలపై అధికారుల కసరత్తుగానే మిగిలింది. ప్రభుత్వం మారడంతో ఈ ఆశలకు నీళ్ల చల్లినట్లేనని చెప్పొచ్చు. గతంలో సుమారు రూ. 250 కోట్లతో దుబ్బాక మాస్టర్‌ప్లాన్‌తోపాటు, రహదారి విస్తరణకు, దుబ్బాక-హబ్షీపూర్ రహదారికి అప్పటి ఎమ్మెల్యే దివంగత నేత సోలిపేట రామలింగారెడ్డి ముఖ్యమంత్రికి విన్నవించారు. అయితే, ఒక్క రహదారి విస్తరణ కూడా జరగలేదు. ఇక ఆరు నెలల క్రితం దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి దుబ్బాకకు అభివృద్ధి నిధులతో పాటు, రింగ్‌రోడ్డు, దుబ్బాక-హబ్షీపూర్ నాలుగు వరసల రహదారిని మంజూరు చేయాలని విన్నవించారు. వెంటనే నాలుగు లేన్ల రహదారికి ప్రతిపాదనలు అందజేయాలని సీఎం సూచించగా, ఇటీవల ప్రతిపాదనలు కూడా పంపారు.

ముఖ్యమంత్రులు ఇద్దరూ హామీ ఇచ్చారు... ప్రతిపాదనలు కూడా నాలుగుసార్లు ప్రభుత్వానికి అందజేశారు. సరిగ్గా పదేళ్లు గడిచినా దుబ్బాక మాస్టర్‌ప్లాన్, రింగ్‌రోడ్డు, నాలుగు వరుసల రహదారికి మాత్రం మోక్షం లభించలేదు. ఏళ్లనాటి అభివృద్ధి కల కలగానే మిగిలిపోయింది. మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా వేసిన రింగ్‌రోడ్డు మట్టి రోడ్డు ప్రస్తుతం పూర్తిగా బురదమయంగా మారింది. దుబ్బాక అభివృద్ధి విషయంలో పాలకుల నిర్లక్ష్యానికి నిండు నిదర్శనంగా మున్సిపల్ రహదారులు మిగిలిపోయాయి. ప్రభుత్వం మారడంతోనైనా మోక్షం వస్తుందా అని దుబ్బాక ప్రజలు ఎదురుచూస్తున్నారు.

అడుగడుగునా ఆటంకాలు

దుబ్బాక పట్టణం సుమారు నాలుగు విలీన గ్రామాలను కలుపుకొని 69 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. సుమారు ఏడు ప్రధాన రహదారులు 100ఫీట్ల అడుగుల విస్తీర్ణంతో విస్తరించాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో చేర్వాపూర్ రహదారి నుంచి బైపాస్ గుండా పెద్దచీకోడు రహదారి వరకు. ఛత్రపతి శివాజీ విగ్రహం వద్ద నుంచి దుంపలపల్లి వార్డు శివారు (చిన్నగుండవెల్లి రహదారి వరకు). దుంపలపల్లి నుంచి చేర్వాపూర్ రహదారి. అంబేడ్కర్ నగర్ నుంచి చెల్లాపూర్ వార్డు సరిహద్దు (ముస్తాబాద్ రహదారి) వరకు. శాస్త్రీ విగ్రహం నుంచి మల్లాయపల్లి రహదారి వరకు విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అయితే, ముస్తాబాద్ నుంచి దుబ్బాక అంబేడ్కర్ రహదారి విస్తరణకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా, ఎన్నికల సమయంలో మంజూరు కావడంతో ప్రభుత్వం మారి, పనులు ఆగిపోయాయి. దుబ్బాకలోని కేసీఆర్ స్కూల్ వద్ద నుంచి చెల్లాపూర్ వరకు అతుకుల బొంతగా పనులు చేపట్టి, మధ్యలోనే వదిలేశారు.

అంతర్గత రహదారుల విస్తరణ శూన్యం

మాస్టర్‌ప్లాన్ ప్రకారం అంతర్గత వీధి రహదారులు 60 నుంచి 30 ఫీట్ల వరకు విస్తరణ జరగాలి. వీటిని మూడు విభాగాలుగా విభజించారు కమర్షియల్ జోన్ 60 ఫీట్లకు పైగా విస్తరణ. మిక్స్‌డ్ జోన్ 60 నుంచి 30 ఫీట్ల వరకు.. రెసిడెన్షియల్ జోన్ దాదాపు 30 ఫీట్ల వరకు. అయితే, దీని అమలుకు రాజకీయ జోక్యం అడ్డువస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి.

అతీగతీలేని రింగ్‌రోడ్డు

దుబ్బాక పట్టణంలో విలీన గ్రామాలను కలుపుతూ రింగ్‌రోడ్డు ప్రతిపాదనను దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి రూపొందించారు. ఆయన మరణానంతరం, రాజకీయ పరిస్థితులు మారడంతో రింగ్‌రోడ్డుకు గ్రహణం పట్టింది. గత ప్రభుత్వంలో మున్సిపల్ నిధుల నుంచి చేర్వాపూర్ రహదారి గుండా దుంపలపల్లి రహదారిని కలుపుతూ, సబ్‌రిజిస్ట్రేషన్ వరకు న్యాపార్మేషన్‌ను పూర్తి చేశారు. మట్టి పోసిన అధికారులు ప్రస్తుతం నిధులు మంజూరు కాకపోవడంతో పనులను వదిలేశారు. చేర్వాపూర్, దుంపలపల్లి, చెల్లాపూర్, మల్లాయపల్లి, లచ్చపేట, ధర్మాజీపేట వార్డులను కలుపుతూ వేయాలనుకున్న రింగురోడ్డు ప్రతిపాదన పూర్తిగా అటకెక్కింది.

మళ్లీ రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

మిగతా 8వ పేజీలో



దుబ్బాకలో మట్టితోనే ఆగిపోయిన రింగ్‌రోడ్డు



అక్కన్నపేట మండలం చౌటకుంట తండాలో ట్రాక్టర్‌లో అక్రమంగా తరలిస్తున్న కలప

యథేచ్ఛగా చెట్ల నరికివేత

● ఇటుక బట్టీలు, బొగ్గు తయారీ ● సామిల్లులకు జోరుగా అక్రమ రవాణా
● మామూళ్ల మత్తులో కన్నెత్తి చూడని అటవీ, రెవెన్యూ అధికారులు!!

అక్కన్నపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి, ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తుంటే... ఇటు అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా వృక్ష సంపదను నరికి తరలిస్తున్నారు. పచ్చదనం పెంచాలన్న ప్రభుత్వ లక్ష్యానికి గండి కొడుతూ అధికారుల కనుసన్నల్లోనే ఈ చీకటి వ్యాపారం జోరుగా సాగుతోంది. పర్యావరణ పరిరక్షణ ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతుండగా, అక్కన్నపేట మండలంలో అటవీ, రెవెన్యూశాఖల మామూళ్ల దందా కలప అక్రమ రవాణాకు అడ్డూ అదుపూ లేకుండా పోవడానికి కారణమవుతోంది.

అలసత్వంతో అక్రమ దందాకు ఊతం

కొద్దిరోజులుగా అక్కన్నపేట మండలంలో చెట్ల నరికివేత యథేచ్ఛగా సాగుతున్నప్పటికీ, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు దీన్ని పట్టించుకోవడం లేదని, మామూళ్లు తీసుకుంటున్నారని పలువురు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. ప్రతిరోజూ అధికారుల కళ్లు గప్పి ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. కలపకు ఇటుక బట్టీలు, బొగ్గు తయారీ కేంద్రాలలో మంచి డిమాండ్ ఉండడంతో, అక్రమార్కులు చెట్లను నరికి దర్జాగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది అక్రమార్కులు కేవలం ఒక్క చెట్టుకు అనుమతి తీసుకుని, దానికి బదులుగా ఎక్కువ సంఖ్యలో చెట్లను నరికివేస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే అధికారుల అనుమతులున్నాయంటూ సమాధానం చెబుతున్నారని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. మండల పరిధిలోని కుందనవానిపల్లి, గండిపల్లి, చౌటకుంట తండా, రామవరం తదితర ప్రాంతాల్లో ఎక్కువగా చెట్ల నరికివేత జరుగుతోంది. అక్రమంగా నరికిన కలపను పెద్ద ఎత్తున జనగామ, చేర్యాల, మద్దూరు, సిద్దిపేట ప్రాంతాలకు తరలిస్తున్నారు. అయినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అక్రమంగా కలప తరలిస్తున్న ట్రాక్టర్లు అధికారులకు చిక్కినా, కేవలం నామమాత్రంగా జరిమానాలు విధించి, తెల్లారేసరికి వదిలివేస్తున్నారని సమాచారం. మండలంలో రోజుకు సుమారు ఐదు ట్రాక్టర్ల వరకు కలపను పగలు, రాత్రి సమయాల్లో దర్జాగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. వాల్టా చట్టం ప్రకారం కలప, ఇసుక అక్రమ తరలింపును అధికారులు అడ్డుకోవాల్సి ఉంటుంది. కానీ మండల స్థాయిలో ఏ అధికారి కూడా ఈ చట్టాన్ని



మిగతా 8వ పేజీలో

తూకంపై పర్యవేక్షణ ఏదీ?

● జిల్లాలో జాడ లేని తూనికలు-కొలతల అధికారులు
● మార్కెట్లలో నేటికీ వినియోగంలో పాత తక్కెడ
● కిలో కొంటే వచ్చేది 900 గ్రాములే
● మోసపోతున్న కొనుగోలుదారులు

8

చలికాలం... జరభద్రం

● క్రమంగా పంజా విసురుతున్న చలి..
● ఆస్తమా, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడే వారు అప్రమత్తంగా ఉండాలి
● దగ్గు, జలుబు తగ్గకుంటే వైద్యులను సంప్రదించాలి

7



వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

● తొమ్మిది మందికి గాయాలు
● కందిలో ఆర్టీసీ బస్సు, వాహనం ఢీ... ఒకరు మృతి, నలుగురికి గాయాలు
● కొమురవెల్లి మండలంలో లారీ, బైక్ ఢీకొనడంతో మహిళ దుర్మరణం

7



కొండపోచమ్మ ఆలయంలో..



కొమురవెల్లి మల్లన్న ఆలయం వద్ద భక్తుల సందడి

ఆలయాల్లో కార్తీక శోభ

● నాచగిరి, కొమురవెల్లి, కొండపోచమ్మ క్షేత్రాల్లో భక్తజన సందోహం

వర్గల్/కొమురవెల్లి/జగదేవ్‌పూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పురస్కరించుకుని నాచగిరి లక్ష్మీనృసింహస్వామి క్షేత్రం, కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధి, కొండపోచమ్మ ఆలయాలలో ఆదివారం వేలాది మంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు, సామూహిక వ్రతాలు ఘనంగా నిర్వహించారు. వర్గల్ మండలం నాచగిరి క్షేత్రానికి భక్తులు భారీగా తరలివచ్చారు. ఆలయ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సామూహిక సత్యనారయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఆలయ మండపంలో 198 మంది జంటలు సత్యనారయణ స్వామి వ్రతాలను ఆచరించారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి సన్నిధిలో భక్తులు సందడి చేశారు. గంగిరేణి చెట్టు వద్ద, ఆలయ ముఖ మండపంలో పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకొని బండారి, ఒడి బియ్యం సమర్పించి తమ కోర్కెలను ఈడేర్చమని వేడుకున్నారు. విజయాచల గుట్టపై ఎల్లమ్మ, పోచమ్మ అమ్మవార్లను దర్శించుకొని బెల్లం, కల్లుసాక సమర్పించారు. సుమారు 15 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఉదయం కొమురవెల్లి మల్లన్నను దర్శించుకున్న భక్తులు మధ్యాహ్నం జగదేవ్‌పూర్ మండలంలోని కొండపోచమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది.

వృద్ధురాలిని షెల్టర్ హోమ్‌లో చేర్చిన పోలీసులు

కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన జోర్రీగల బాలనర్సవ్వ అనే వృద్ధురాలు నిరాశ్రయురాలై మల్లన్న గుడి దగ్గర భిక్షాటన చేస్తుంది. గమనించిన కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్ స్పందించారు. ఆయన సిద్దిపేటలోని లార్డ్ షెల్టర్ హోమ్ వారితో మాట్లాడి, ఆ వృద్ధురాలిని మహిళా కానిస్టేబుల్‌తో పంపించి అందులో చేర్పించారు.



నాచగిరి లక్ష్మీనరసింహ ఆలయంలో భక్తుల రద్దీ

టోల్‌ప్లాజా వద్ద భారీ రద్దీ!

కొండపాక మండలం దుద్దెడ టోల్‌ప్లాజా వద్ద ఆదివారం రాత్రి భారీగా వాహనాల రద్దీ నెలకొన్నది. సిద్దిపేట నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాలు బారులు తీరాయి. సాధారణంగా వారాంతపు సెలవు ముగియడంతోపాటు, ఈ ఏడాది కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా సొంత గ్రామాలకు, పుణ్యక్షేత్రాలకు వెళ్లిన వేలాది మంది ప్రజలు... తిరిగి హైదరాబాద్‌కు బయలుదేరడంతో ఈ రద్దీ ఏర్పడింది. ఒకేసారి పెద్ద సంఖ్యలో వాహనాలు టోల్‌ప్లాజాను దాటుతుండడంతో సిబ్బంది కూడా కాసేపు తంటాలు పడాల్సి వచ్చింది. టోల్ గేట్ల వద్ద వాహనాలు నెమ్మదిగా కదలడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

- కొండపాక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి)



పట్టింపులేక పడావు

● శిథిలావస్థకు సంగారెడ్డి హెరిటేజ్ జైలు మ్యూజియం ● చెదిరిపోతున్న 230 ఏళ్ల వారసత్వ సంపద

సంగారెడ్డి అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డిలోని 230 ఏళ్ల చరిత్ర కలిగిన హెరిటేజ్ జైలు మ్యూజియం పర్యవేక్షణ లేక పడావు పడుతున్నది. ఈ వారసత్వ కట్టడం ఆదరణ లేక క్రమక్రమంగా కూలిపోతున్నది. ఉమ్మడి మెదక్ జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో 1,796లో ఈ జైలు భవనాన్ని నిర్మించారు. మారుతున్న అవసరాలకు అనుగుణంగా కంది శివారులో నిర్మించిన నూతన నూతన భవనంలోని 2012లో జిల్లా జైలును తరలించారు. ఈ నేపథ్యంలో పాత జిల్లా జైలును 2016 జూన్ 5న హెరిటేజ్ జైలు మ్యూజియంగా మార్చగా కొంత కాలంగా పర్యవేక్షణలేక మూతబడింది.

సంస్కరణలకు నాంది

జైళ్లశాఖ డీజీగా వీకే సింగ్ ఉన్న క్రమంలో పలు సంస్కరణలకు నాంది పలికారు. ఇందులో భాగంగా 2016 జూన్ 5న సంగారెడ్డిలోని పాత జిల్లా జైలును హెరిటేజ్ జైలు మ్యూజియంగా తీర్చిదిద్దారు. ఏళ్ల నాటి చరిత్ర కలిగిన ఈ జైలు మ్యూజియంలో పురాతన శిక్షలకు సంబంధించిన ఆనవాళ్లు, కఠిన శిక్షల గురించిన చిత్రాలను అమర్చారు. పాత తరం జైళ్లలో వినియోగించిన పనిముట్లు, పరికరాలు, ఖైదీలు వినియోగించే వస్తువులను ప్రదర్శనకు పెట్టారు. అలాగే మసాజ్ చేసుకునేందుకు వీలుగా కేరళ ఆయుర్వేదిక్ విలేజ్‌ను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా 'ఫీల్ ది జైల్' పేరిట రూ.500 చెల్లిస్తే ఒక రోజం తా ఖైదీ మాదిరిగా కారాగారంలో గడిపే అవకాశం ఈ మ్యూజియంలో కల్పించారు. పలు సినిమాలు, షార్ట్ ఫిలిమ్స్ ఆల్బమ్స్ చిత్రీకరణకు ఈ మ్యూజియం వేదికగా మారింది.

ఆధునీకరిస్తే వారసత్వ పదిలం

సంగారెడ్డిలోని హెరిటేజ్ జైలు మ్యూజియం సుమారు నాలుగున్నర ఎకరాల్లో ఉంది. మ్యూజియం వెనకాల జైళ్ల శాఖకు చెందిన కొంత స్థలంలో 2019 నుంచి బీపీసీఎల్ పెట్రోల్ బంక్ కొనసాగిస్తున్నారు. ఇదే మ్యూజియం భవనంలో ప్రస్తుతం ఉమ్మడి జిల్లా సబ్‌జైళ్ల అధికారి (డీఎస్‌జేవో) కార్యాలయం కొంత కాలంగా కొనసాగుతున్నది. అయితే ఈ మ్యూజియం ఒక పక్క నుంచి కూలిపోతూ శిథిలావస్థకు చేరుతుండడంతో ఆ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. మ్యూజియంలోని పలు బ్యారక్‌లు కూలిపోతున్నాయి. ప్రభుత్వం ఈ వారసత్వ కట్టడాన్ని ఆధునీకరించి ఇతర అవసరాలకు వినియోగిస్తే వారసత్వ కట్టడం పదిలంగా ఉంటుందని పేర్కొంటున్నారు.

గుర్తింపు పొందిన క్రీడా సంఘాల

వివరాలివ్వండి

● డీవైఎస్‌వోకు శాట్స్ ఆదేశం

సంగారెడ్డి అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లాలో క్రీడా సంఘాలు ఎన్ని ఉన్నాయి. వాటిలో ఉన్న సభ్యులెందరు, వారి పేర్లతో కూడిన సమగ్ర వివరాలు పంపాలని స్పోర్ట్ అథారిటీ ఆఫ్ తెలంగాణ స్టేట్(శాట్స్) జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారిని ఆదేశించింది. దీంతో ఆ శాఖ జిల్లా అధికారి 17 క్రీడా సంఘాల వివరాలతో కూడిన జాబితాను శాట్స్‌కు నివేదించారు. ఇదిలా ఉంటే జిల్లాలో క్రీడలతో సంబంధం లేని చాలా మంది వ్యక్తులు తమదే గుర్తింపు కలిగిన క్రీడా సంఘంగా వ్యవహరిస్తూ చెలామణి అవుతున్నారనే ఆరోపణలున్నాయి. వాస్తవానికి కొన్ని క్రీడా సంఘాల నాయకులు సుమారుగా ఇరవై సంవత్సరాలుగా ఒకరిద్దరే కొనసాగుతున్నారనే విమర్శలున్నాయి. గుర్తింపు లేని అసోసియేషన్లతో క్రీడా రంగంతో పాటు క్రీడాకారుల భవిష్యత్‌పై ప్రశ్నార్థకంగా మారుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే గుర్తింపు లేని సంఘాలను చెక్ పెట్టేందుకు ప్రభుత్వం ఈమేరకు నివేదిక కోరినట్టు తెలుస్తోంది. నూతన క్రీడా పాలసీలో భాగంగానే శాట్స్ ఈమేరకు సమాచారం సేకరిస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. కాగా శాట్స్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ గుర్తింపు కలిగిన క్రీడా సంఘాల వివరాలతో కూడిన జాబితాను మల్లగుల్లాలుపడి శాట్స్‌కు నివేదించినట్టు తెలిసింది. వాటి సమగ్ర వివరాలు తెలపాలని 'ఆంధ్రజ్యోతి' కోరగా డీవైఎస్‌వో ఆసక్తి చూపకుండా దాటవేశారు.

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఏషియన్ తారకరామ 70 ఎంఎం - కాచిగూడ
అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
భ్రమరాంబ - మల్లికార్జున కాంప్లెక్స్ - కూకట్‌పల్లి

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING OPENS



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి
ఏఆర్‌బి సినిమాస్ - వనస్థలిపురం
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

SUPER HIT నేడే చూడండి



సంధ్య 35ఎంఎం-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

హిందీ వర్షన్

Ganga Entertainments 9966963111

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



TRIPURA CREATIONS

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



BHAVAPRITA PRODUCTIONS 9030161717

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



GANESH BHARI 9296509333

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




SKML MOTION PICTURES THRO GANESH BHARI

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




GANESH BHARI 9296509333

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



MG MOVIES 9989522999

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 1.30,6.00,10.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

హిందీ వర్షన్

GLOBAL CINEMAS RELEASE

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 70 ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

హిందీ వర్షన్

GEETHA FILM DISTRIBUTORS

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70 ఎం.ఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

మెదక్ సీఎస్ఐ పాస్‌నేట్‌లో
సంపత్ ప్యానెల్ ఘన విజయం!

● 20 మంది సభ్యులకు 13 మంది సంపత్ ప్యానెల్ సభ్యుల గెలుపు

● మూడేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న నూతన కమిటీ


ఆదివారం ప్రత్యేక ప్రార్థనల్లో నూతన సభ్యులు

మెదక్ కల్చరల్, నవంబర్ 9 (ఆంధ్రజ్యోతి) : మెదక్ సీఎస్ఐ (చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) పాస్‌నేట్ ఎన్నికలు శనివారం మెదక్ చర్చి ప్రాంగణంలోని సండే స్కూల్ హాల్‌లో జరిగాయి. మినిస్టీరియల్ కమీషనరీ విల్సన్, డీసీసీ వైస్ చైర్మన్ జేసుదాస్, ప్రెస్‌బీటర్ ఇన్‌చార్జి శాంతయ్య పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించబడ్డాయి. చర్చి ప్రాంగణంలో ఓటర్లు, పోటీదారులు పెద్ద సంఖ్యలో హాజరుకావడంతో సందడిగా మారింది. ఈ ఎన్నికల్లో మొత్తం 20 మంది సభ్యుల ఎంపిక కోసం మూడు ప్యానెళ్లకు చెందిన 60 మంది పోటీలో నిలిచారు. సంఘానికి చెందిన సుమారు 1712 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రెసెంటింగ్ ఆఫీసర్లుగా పద్మారావు, జ్ఞానప్రసాద్, దాదాపు 50 మంది ఎన్నికల సిబ్బందితో పోలింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయింది. పోలింగ్ అనంతరం ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ శనివారం అర్ధరాత్రి వరకు కొనసాగింది. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో గంట సంపత్ ప్యానెల్ విజయం సాధించినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ప్యానెల్‌కు చెందిన మొత్తం 20 స్థానాల్లో అత్యధికంగా 13 మంది సభ్యులు గెలుపొందారు. ఇతర ప్యానెల్‌లకు చెందిన ఏడుగురు సభ్యులు విజయం సాధించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ నూతన కమిటీ పదవి కాలం మూడు సంవత్సరాల పాటు కొనసాగనుంది. గెలుపొందిన సభ్యులను వారి మద్దతుదారులు, అనుచరులు ఘనంగా సన్మానించారు. ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

గెలుపొందిన సభ్యులు వీరే...

గంట సంపత్, సువాన్ డగ్లస్, మెట్టు దేవప్రకాశం, బైరామ్ సుశీల్, గొల్లబోయిన సునీల్, మంగ సురేందర్, ఆరే ప్రభుదాస్, బిట్ల ప్రభుదయానంద్, ఆకుల మాణిక్యరావు, నీరుడి ఫ్రాంక్ జాన్సన్, పీక్ మోసెస్ మనోహర్, గండిబోయిన శాంసన్ సందీప్, పాతా లిల్లీ గ్రేస్, సోమ జాకబ్ ఫ్రాన్సిస్, ముల్కి శ్రీకాంత్ కుమార్, బచ్చోళ్ల అనంతరావు, మార్కిలి జోయెల్ సామ్ బెనెడిక్ట్, జానపతి వరప్రసాద్, వేముల శ్రీనివాస్, అమ్మిపురం శాంతి సుమమాల

ఇంత అధ్వానమా?

ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరి, వాటి ప్రాంగణాలు అధ్వానంగా మారాయి. మెదక్, సంగారెడ్డి జిల్లాల్లోని పలు మండలాల్లో కార్యాలయాల దుస్థితి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కళ్లకు కడుతోంది. నర్సాపూర్, జహీరాబాద్, మునిపల్లిలో ప్రభుత్వ భవనాలు కూలుతున్నా, చెత్తచెదారంతో అధ్వానంగా మారుతున్నా వాటిని పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు.

- నర్సాపూర్/జహీరాబాద్/మునిపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి)

అస్తవ్యస్తంగా ప్రభుత్వ కార్యాలయాలు

నర్సాపూర్‌లో విషపురుగుల అడ్డాగా ఎంపీడీవో ప్రాంగణం

జహీరాబాద్‌లో ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌కు తాళం

మునిపల్లిలో శిథిలావస్థలో ఎంపీడీవో ఆఫీస్

అపరిశుభ్రతకు నిలయాలు

జహీరాబాద్ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారాయి. కార్యాలయం అంతర్భాగంతో పాటు పరిసర ప్రాంతాల్లో చెట్ల ఆకులు, పిచ్చిమొక్కలు పేరుకుపోయి మురికిగా కనిపిస్తున్నాయి. గతంలో పచ్చదనం, పరిశుభ్రత పేరుతో శ్రమదానం కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు, ప్రస్తుతం ఆ దిశగా దృష్టి పెట్టడం లేదు. పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రాంగణం చెత్త, పిచ్చిమొక్కలు, చిత్తుకాగితాలతో పేరుకుపోయి దుర్భరంగా మారింది. కాసేపు సేద తీరడానికి వీలుగా ఉన్న ఈ గెస్ట్‌హౌస్‌కు సంబంధిత అధికారులు గేటుకు తాళం వేసి ఉంచారు. దీంతో ప్రముఖుల కూడా దీనిని ఉపయోగించుకోలేకపోతున్నారు. అటవీశాఖ, ఎంపీడీవో, పంచాయతీరాజ్ వంటి అనేక కార్యాలయాలు అపరిశుభ్రతతో కనిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని కార్యాలయాలకు వచ్చే ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.


చెట్ల ఆకులతో జహీరాబాద్‌లోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్


మునిపల్లి ఎంపీడీవో కార్యాలయం గోడకు వచ్చిన తడి

కూలే స్థితిలో ఎంపీడీవో కార్యాలయం

మునిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయం శిథిలావస్థకు చేరుకున్నది. ఈ కార్యాలయం 1988లో ప్రారంభమైంది. దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. వర్షాలకు గోడల నుంచి చెమ్మ వస్తుండటంతో పాటు పెచ్చులూడుతున్నాయి. ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి నెలకొనడంతో, కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇటీవల మండలంలోని లింగంపల్లి గురుకుల సొసైటీ హాస్టల్ భవనం కూలి ముగ్గురు విద్యార్థులు గాయపడిన ఘటన నేపథ్యంలో శిథిలావస్థకు చేరిన కార్యాలయాల్లో విధులు నిర్వర్తించాలంటేనే ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, పాత ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించి వెంటనే నూతన భవనాన్ని నిర్మించాలని ఉద్యోగులు, మండల ప్రజలు కోరుతున్నారు. అంతేకాకుండా, మునిపల్లి ఎంపీడీవో కార్యాలయానికి కనీసం బోర్డు కూడా లేకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. తక్షణమే కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.


మండల పరిషత్ ప్రాంగణంలో కూలుతున్న భవనాలు

పాములు, విషపురుగులు..

నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణం దయనీయ స్థితిలో ఉంది. సుమారు 40 ఏళ్ల క్రితం, మండల వ్యవస్థకు ముందు ఉన్న బ్లాక్ వ్యవస్థ సమయంలో నిర్మించిన ఆరు క్వార్టర్లు ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (బీడీవో) కార్యాలయంతో పాటు నిర్మించిన ఈ క్వార్టర్లలో గతంలో ఎమ్మెల్యేలు, అధికారులు కూడా నివాసం ఉండేవారు. నేడు వీటిలో ఒకటి (ఒకప్పటి ఎమ్మెల్యే వినియోగించిన క్వార్టర్) మినహా, మిగిలిన నాలుగు క్వార్టర్లు పూర్తిగా కూలిపోయే స్థితికి వచ్చాయి. దీని పరిసర ప్రాంతమంతా పిచ్చిమొక్కలతో, చెత్తాచెదారంతో నిండిపోయి అధ్వానంగా తయారైంది. ఈ ప్రాంతంలోనే ఆర్డీవో, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, పశుసంవర్ధక శాఖ వంటి ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, రాత్రింబవళ్లు విద్యార్థినులు ఉండే బాలికల వసతిగృహం ఉన్నా, శిథిల భవనాలను పట్టించుకునేవారు లేరు. ఈ కంపుకొట్టే పరిసరాలతో పాములతో పాటు ఇతర విషపురుగులు సంచరిస్తుండటంతో అటువైపు వెళ్లే ఉద్యోగులు, ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శిథిల భవనాలను తొలగించి, ఆ స్థలంలో కొత్త ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని, పిచ్చిమొక్కలు తొలగించి, మొక్కలను నాటాలని ప్రజలు కోరుతున్నారు.


పిచ్చిమొక్కలతో ఉన్న క్వార్టర్స్

15వ ఏట విడిచి వెళ్లి.. 50 ఏళ్లకు తిరిగి వచ్చి


సంగన్నను సన్మానిస్తున్న గ్రామస్థులు, కుటుంబసభ్యులు

ఝరాసంగం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 50 ఏళ్ల తర్వాత పుట్టిన ఊరిని, ఆప్తులను వెతుక్కుంటూ ఓ వ్యక్తి తిరిగి స్వగ్రామానికి చేరుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం బొప్పన్‌పల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన కమ్మరి నాగప్ప-మోహనమ్మ దంపతుల చిన్న కుమారుడైన సంగన్న, దాదాపు 50 సంవత్సరాల క్రితం, తన 15వ ఏట కుటుంబాన్ని విడిచి వెళ్లిపోయారు. అప్పటి నుంచి ఆయన గురించి ఎలాంటి సమాచారం లేదు. సంగన్న మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా, మాలేగావ్ తాలూకా, చంద్రమణినగర్‌లో స్థిరపడి, అక్కడే వివాహం చేసుకుని, నలుగురు సంతానంతో జీవనం సాగిస్తున్నారు. అయితే, తరచూ పుట్టిన ఊరు, తల్లిదండ్రులు, చిన్ననాటి స్నేహితులు గుర్తుకు రావడంతో, సంగన్న మహారాష్ట్ర నుంచి వెతుక్కుంటూ ఆదివారం బొప్పాన్‌పల్లి గ్రామానికి చేరుకున్నారు. నేరుగా తమ ఇంటి వద్దకు వెళ్లి కుటుంబసభ్యులను పలకరించారు. పలు ప్రశ్నలతో అతడేనని నిర్ధారించుకున్న కుటుంబసభ్యులు అనంతరం భావోద్వేగంతో సంగన్నను అక్కున చేర్చుకున్నారు.

వైద్యారోగ్య శాఖ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయాలి

సంగారెడ్డి రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : వైద్యారోగ్య శాఖలో పని చేసే ఉద్యోగులందరికీ కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు భూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పర్మినెంట్, కాంట్రాక్టు ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనమివ్వాలని, పీఆర్సీ, డీఏ బకాయిలు విడుదల చేయాలన్నారు. ప్రతీనెల వేతనాలు సక్రమంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో ఈనెల 18వన నిర్వహించ తలపెట్టిన మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేత

సిద్దిపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్‌లను పోలీసులు పట్టుకున్నారు. ఎస్ఐ సైఫ్ అలీ తెలిపిన వివరాల ప్రకారం చిన్నకోడూరు మండలం మల్లారం, చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాల శివారులోని వాగుల నుంచి ఆదివారం ట్రాక్టర్‌లలో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎస్ఐ సిబ్బందితో వెళ్లి దాడి చేశారు. ట్రాక్టర్‌లను స్వాధీనం చేసుకొని పోలీసుస్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

రహదారులు నెత్తురోడాయి. ఆదివారం ఉమ్మడి జిల్లాలో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందగా, తొమ్మిది మందికి గాయాలయ్యాయి. సంగారెడ్డి జిల్లా కందిలో హైవే 65పై ఆర్టీసీ బస్సును, తుఫాన్ ఢీకొనడంతో ఒకరు, సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని లెనిన్‌నగర్‌లో లారీ, బైక్‌ను ఢీకొనడంతో మరొకరు దుర్మరణం పాలయ్యారు.

తొమ్మిది మందికి గాయాలు

● కందిలో ఆర్టీసీ బస్సు, తుఫాన్ ఢీ... ఒకరు మృతి, నలుగురికి గాయాలు

● కొమురవెల్లి మండలంలో లారీ, బైక్ ఢీకొనడంతో మహిళ దుర్మరణం

● పాలంపల్లిలో ఆటో బోల్తా పడి నలుగురు, కూచారంలో బైక్‌పై నుంచి పడి ఒకరికి గాయాలు


ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో నుజ్జునుజ్జయిన వాహనం ముందుభాగం

కంది, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సును తుఫాన్ వాహనం ఢీ కొనడంతో ఒకరు మృతిచెందగా, మరో నలుగురికి తీవ్ర గాయాలైన సంఘటన సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని 65వ నంబరు జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకున్నది. సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జహీరాబాద్ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న ఆర్టీసీ బస్సును నారాయణఖేడ్ నుంచి బాలానగర్‌కు ప్రయాణికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం కంది శివారులోని చేర్యాల గేటు వద్ద వెనుక నుంచి వేగంగా వచ్చిన ఢీకొన్నది. దీంతో తుఫాన్ వాహనం ముందుభాగం నుజ్జునుజ్జు అయ్యింది. తుఫాన్‌లో ఉన్న నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన శనిగారం బాలయ్య(50) అక్కడికక్కడే మృతిచెందాడు. అలాగే మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. తూప్రాన్ మండలం అల్లాపూరు చెందిన ప్రవీణ్, న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఫరీద్, సిర్గాపూర్ గ్రామానికి చెందిన సీతారాం, రాయచూరుకు చెందిన కాలప్ప గాయపడ్డారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


శనిగారం బాలయ్య (ఫైల్)

బాలయ్య మృతితో చాంద్‌ఖాన్‌పల్లిలో విషాదం

నారాయణఖేడ్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి) : కంది ప్రమాదంలో ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లికి చెందిన శనిగారం బాలయ్య(50) మృతిచెందడంతో గ్రామ పరిధిలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాలయ్య నారాయణఖేడ్‌లో సీజనల్ పండ్లు, పూలు, విక్రయిస్తుంటాడు. హైదరాబాద్ నుంచి తీసుకురావడం కోసం తెల్లవారుజామున బయలు దేరగా ఈ ప్రమాదం జరిగింది. బాలయ్యకు భార్య భూమయ్య, కుమారుడు, కూతురు ఉన్నారు. చాంద్‌ఖాన్‌పల్లితో పాటు నారాయణఖేడ్ మార్కెట్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

లెనిన్ నగర్‌లో మహిళ

కొమురవెల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : కొమురవెల్లి మండలంలోని లెనిన్‌నగర్ గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన చోటు చేసుకున్నది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. చిన్నకోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల రమేష్ తన భార్య పిల్లలతో కలిసి బైక్‌పై చేర్యాల వెళ్లి వస్తుండగా లెనిన్‌నగర్ గ్రామ శివారులో లారీ ఢీకొనడంతో ప్రమాద స్థలంలోనే రమేష్ భార్య ఎర్రోళ్ల సునీత మృతి చెందింది. రమేష్‌కు ఆయన కూతురికి తీవ్ర గాయాలయ్యాయి. లారీ డ్రైవర్ పరారయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజుగౌడ్ తెలిపారు.



పాలంపల్లిలో అదుపుతప్పి బోల్తాపడిన ఆటో

దైవ దర్శనానికి వెళ్తున్న ఆటో బోల్తా

చేగుంట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలైన ఘటన చేగుంట మండల పరిధిలోని పొలంపల్లి గ్రామ శివారులో మెదక్ రోడ్డులో ఆదివారం చోటుచేసుకున్నది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. చిన్న శంకరంపేట మండలం సంగాయిపల్లి గ్రామానికి చెందిన స్వామి(25), నర్సింలు(50), లక్ష్మి(60), నర్సమ్మ(40) కుటుంబసభ్యులతో కలిసి దైవ దర్శనం కోసం చేగుంట మండలం కర్నల్‌పల్లి రేణుక ఎల్లమ్మ ఆలయానికి వెళుతున్నారు. మార్గ మధ్యలో పొలంపల్లి సమీపంలోకి రాగానే ఆటో అదుపు తప్పి రోడ్డు కిందికి పల్టీ కొట్టి బోల్తా పడడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే 108 అంబులెన్స్‌లో గాయపడిన వారిని మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న చేగుంట పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

హైవే 44పై ఒకరికి గాయాలు

మనోహరాబాద్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్ర గాయాలైన ఘటన మండల కేంద్రంలో జాతీయ రహదారిపై శనివారం చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కూచారం వద్ద 44వ జాతీయ రహదారి బైక్‌పై నుంచి కిందపడి వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలిసిన పోలీసులు ఘటనా స్థలం చేరుకుని వెంటనే యువకుడిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. గాయపడిని వ్యక్తి మేడ్చేల్ జిల్లా పూడురు గ్రామానికి చెందిన వ్యక్తిగా బైక్ నెంబర్ ద్వారా గుర్తించామని ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఏడుపాయలలో అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతదేహం లభ్యం

ఐదురోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లి.. చెక్ డ్యామ్‌లోశవమై

పాపన్నపేట నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : ఐదురోజుల క్రితం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన యువకుడు ఏడుపాయల ఆలయ సమీపంలోని చెక్‌డ్యాంలో శవమై తేలిన ఘటన ఆదివారం వెలుగుచూసింది. కుటుంబసభ్యులు, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నార్సింగి గ్రామానికి చెందిన వడ్ల మహేష్(33) గ్రామానికి చెందిన స్నేహితుడు నర్సింలుతో కలిసి ఈనెల 5న కార్తిక పౌర్ణమి సందర్భంగా ఏడుపాయల ఆలయానికి వెళ్లారు. అక్కడి నుంచి మహేష్ హైదరాబాద్‌లో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పడంతో నర్సింలు ఒక్కడే తిరిగి గ్రామానికి వెళ్లాడు. కాగా మరుసటి రోజు బంధువులు వాకాబు చేయగా మహేష్ తన వద్దకు రాలేదని చెప్పారు. దీంతో ఆచూకీ కోసం వెతకడం ప్రారంభించారు. కుటుంబసభ్యులు శనివారం పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఈ క్రమంలో శనివారం రాత్రి ఏడుపాయల చెక్‌డ్యాం సమీపంలో నీటిలో తెలియాడుతున్న యువకుడి మృతదేహాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఆనవాళ్లను బట్టి మహేష్‌గా నిర్ధారించారు. కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఉంటాడని పోలీసులు అభిప్రాయాన్ని వ్యక్తంచేయగా కుటుంబసభ్యులు మాత్రం మృతుడి మరణంపై అనుమానాలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. తల్లి వజ్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం


మర్పడగలో కాలిన గుడిసె

కొండపాక, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమైన సంఘటన కొండపాక మండలం మర్పడగలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన డబ్బేర రేణుక తన ఇద్దరు పిల్లలతో గుడిసెలో నివాసం ఉంటుంది. శనివారం రాత్రి గ్రామంలో బోనాలు తీస్తుండగా రేణుక పిల్లలతో తన బంధువుల ఇంటికి వెళ్లింది. గుడిసెలో ఎవరూ లేని సమయంలో రాత్రి విద్యుదాఘాతంతో మంటలు లేచాయి. ఇంట్లో ఉన్న వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. ఎలాంటి ఆధారం లేని ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి సందర్శించి బాధితురాలుకు తక్షణ సహాయం కింద నిత్యవసర సరుకులను అందజేశారు.

గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి

మునిపల్లి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : గుండెపోటుతో ఓ లారీ డ్రైవర్ మృతిచెందిన సంఘటన మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో శనివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. మునిపల్లి ఎస్ఐ రాజేష్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రం ఆజాంగాడ్ జిల్లా గంభీర్‌పూర్ గ్రామానికి చెందిన రామ్ నగినా యాదవ్(53) ముంబయి నుంచి విశాఖపట్నంకు లోడుతో లారీని తీసుకెళ్తున్నాడు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో సుహాన దాబా వద్ద భోజనం చేసి లారీని తీస్తుండగా, చాతిలో నొప్పి రావడంతో కుప్పకూలాడు. అక్కడ ఉన్న వారు సీపీఆర్ చేసినా ఫలితం లేకుండా పోయింది. మృతుడి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె..

చేర్యాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : విద్యుదాఘాతానికి గురై గేదె మృతిచెందిన సంఘటన ఆదివారం చేర్యాల పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. పట్టణానికి చెందిన వంగాల మల్లయ్యకు చెందిన గేదె గడ్డిమేస్తూ వ్యవసాయ బావి ఆవరణలో ఎసంచరిస్తుండగా పాడిగేదె విద్యుత్ తీగ తగిలి షాక్‌కుగురై మృత్యువాతపడింది. దీంతో రూ.లక్ష నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు మల్లయ్య వేడుకుంటున్నాడు.

చలికాలం... జరభద్రం

● జాగ్రత్తలు పాటించాలి

మిరుదొడ్డి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చలికాలం అంటే కొంతమందికి ఇష్టమే అయినా, ఆరోగ్యపరంగా అనేక సవాళ్లను తీసుకొస్తుంది. రోజురోజుకు చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో, ముఖ్యంగా ఆస్తమా, దీర్ఘకాలిక సమస్యలతో బాధపడేవారు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి. ఉదయాన్నే లేచి పొగమంచుతో హాయిగా గడిపేస్తుంటారు కానీ, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందులు తప్పవు. చలికాలంలో తీసుకోవాల్సిన కీలక జాగ్రత్తల గురించి వైద్యులు పలు సూచనలు చేస్తున్నారు.



అప్రమత్తంగా ఉండాలి

చలికాలంలో జలుబు, శ్వాసకోశ, న్యుమోనియా, చర్మవ్యాధులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. జలుబు, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. డాక్టర్ సూచనల మేరకే మందులు తీసుకోవాలి.

- డాక్టర్ సమీనా సుల్తానా, మిరుదొడ్డి పీహెచ్‌సీ వైద్యాధికారి

చలికాలం తప్పనిసరిగా పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు

● చలికాలంలో రక్తనాళాలు కుంచించుకుపోవడం వలన రక్త ప్రసరణ తగ్గి, రక్తపోటు పెరుగుతుంది. దీని కారణంగా గుండెపై భారం పెరిగి, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి వ్యాయామం (వాకింగ్) తప్పనిసరి. ఎండ వచ్చిన తర్వాతే (ఉదయం 8 గంటల తర్వాత) వాకింగ్‌ను ప్రారంభించాలి.

● గుండె జబ్బులు, అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్), మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు అత్యంత అప్రమత్తంగా ఉండాలి.

● శ్వాసకోశ, న్యుమోనియా ఉన్నవారు చల్లని వాతావరణం, పొగమంచులో ఎక్కువసేపు గడపొద్దు. పిల్లలు, వృద్ధులు త్వరగా న్యుమోనియా బారిన పడే అవకాశం ఉంది. జలుబును నిర్లక్ష్యం చేస్తే అది న్యుమోనియాకు దారితీయవచ్చు. ఇన్‌హేలర్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలి.

● చలి తీవ్రత వల్ల చర్మం పొడిబారి, పగుళ్లు, దురద, ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. నిత్యం మాయిశ్చరైజర్, లోషన్లు వాడాలి. పెదాలకు లిప్‌బామ్ రాయాలి. గోరువెచ్చని నీటితోనే స్నానం చేయాలి.

●చలి ఎక్కువగా బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా వెచ్చని దుస్తులు (స్వెటర్లు, ఉన్ని దుస్తులు), మంకీ క్యాప్‌లు, స్కార్ఫ్‌లు ధరించాలి. ముక్కు, నోటిని రూమాలు లేదా మాస్కుతో కప్పుకోవాలి. ఇది చల్లని గాలి నేరుగా ఊపిరితిత్తుల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటుంది.

● నిత్యం గోరువెచ్చని నీటిని తాగాలి. అప్పటికప్పుడు వండిన వేడి ఆహారం తీసుకోవాలి. కూల్‌డ్రింక్‌లు, ఐస్‌క్రీములు వంటి చల్లని ఆహార పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి. ఆహారంలో వేడిని ఇచ్చే అల్లం, వెల్లుల్లి, బెల్లం వంటివి చేర్చుకోవడం మంచిది.

● శరీర రోగనిరోధక శక్తిని పెంచేందుకు విటమిన్-సి అధికంగా ఉండే పండ్లు (ఉసిరి, నారింజ, నిమ్మ), తాజా



కాయగూరలు తీసుకోవాలి.

● ఏసీ గదులు, చల్లని ప్రదేశాలలో ఉండకుండా చూసుకోవాలి.

● వాహనాలు నడిపేటప్పుడు చేతులకు గ్లౌజులు ధరించడం చాలా ముఖ్యం.

'తూకం'పై పర్యవేక్షణ ఏదీ?

- జిల్లాలో జాడ లేని తూనికలు- కొలతల అధికారులు
- మార్కెట్లలో నేటికీ వినియోగంలో పాత తక్కెడ
- రైతుబజార్లలో చిరువ్యాపారులు మామూలు తక్కెడ వినియోగిస్తున్నా పట్టించుకోని అధికారులు
- కిలో కొంటే వచ్చేది 900 గ్రాములే
- అడుగడుగునా మోసపోతున్న కొనుగోలుదారులు

సిద్దిపేట అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గతంలో కిరాణం షాపులలో పండ్ల మార్కెట్లో కూరగాయల మార్కెట్లో చిరు వ్యాపారస్తుల వద్ద ఏదైనా వస్తువు తూకం వేసి కొనాలంటే చేతితో పట్టుకొని బరువు జోకే తక్కెడ ఉపయోగించి తూకం వేసేవారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎలక్ట్రానిక్ తూకం మెషిన్లు అందుబాటులోకి వచ్చినా, కొందరు పాత పద్ధతిలోనే తూకం వేస్తున్నారు. ఇదేదో పాత పద్ధతి అనుసరిస్తున్నారనుకుంటే పప్పులో కాలేసినట్టే.. ఎలక్ట్రానిక్ మిషన్ కంటే పాత పద్ధతిలో తూకం వేసే తక్కెడలు మోసపూరితంగా ఉంటున్నాయి. జిల్లావ్యాప్తంగా ప్రధాన డివిజన్ మండల కేంద్రాల్లో దాదాపు అన్ని చిరు వ్యాపారాలు పండ్లు కూరగాయలు అమ్మే చోట ఇదే తంతు కొనసాగుతుంది. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ప్రధాన మండల కేంద్రాల్లో రైతు బజార్లు, సిద్దిపేట పట్టణంలో రెండు రైతు బజార్లు ఉండగా జిల్లా వ్యాప్తంగా బిగ్ హోల్ సేల్ మార్కెట్లు, కిరాణం షాపులు, చిరు వ్యాపారక వర్తక వాణిత్యాలు నిరంతరం కొనసాగుతుంటాయి.





స్థానిక రైతు బజార్లో పాత పద్ధతి తక్కెడ వాడుతున్న అమ్మకందారు, రైతు బజార్లో ఎలక్ట్రానిక్ తక్కెడ

తూకంలో మోసం

ఇటీవల ఓ బేకరీకి వెళ్లి తూకం పద్ధతిలో తోస్ తీసుకుంటే కిలోకు 900 గ్రాములు మాత్రమే వచ్చాయని, ఇలా చాలాసార్లు జరిగిందని ఓ వినియోగదారుడు వాపోతున్నాడు. కూరగాయలకు వెళ్తే మార్కెట్ లో ఎక్కువ శాతం పాత పద్ధతిలో చేతితో పట్టుకుని తూకం వేసే తక్కెడలు ఉండడంతో కూరగాయల తూకంలో కూడా చాలా తేడాలు వస్తున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కిరాణం షాపులలో కూడా పప్పులు, పిండి, ఇతర తూకం వస్తువులు తీసుకున్నప్పుడు తూకంలో తేడాలు వస్తున్నాయని ఆరోపణలున్నాయి. చిరు వ్యాపారాలు కొనసాగించే వారు కూడా పాత పద్ధతిలోనే తక్కెడలు ఉపయోగిస్తున్నారు.

జాడ లేని తూనికలు-కొలతల అధికారులు

సిద్దిపేట జిల్లాగా ఏర్పడిన నాటి నుంచి తూనికలు కొలతల శాఖ ఉందని, అందుకు సంబంధించిన అధికారులు పనిచేస్తున్నారనే విషయం నేటికీ చాలా మందికి తెలియదంటే అతిశయోక్తి కాదు. నిర్ణీత సమయంలో కొలతల మిషిన్లు, తూనికల మిషన్లు పర్యవేక్షించి టెక్నాలజీకి అనుగుణంగా మార్పులు చేయాల్సిన అధికారుల జాడ కనిపించకుండా పోయింది. కొన్నేళ్ల తరబడి బాట్లు వాడుతుండడంతో అవి అరిగిపోయి వాటి బరువు తగ్గుతుంది. వాటిని పర్యవేక్షించి మార్చాలని సూచించాల్సిన అధికారులే కరువయ్యారు. ఎలక్ట్రానిక్ తక్కెడలో కూడా టెక్నాలజీని ఉపయోగించి బరువు పరిమాణాన్ని తగ్గిస్తున్నారని ఆరోపణలు ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అసలు పర్యవేక్షణే కరువైతే ఇక చర్యలు ఎలా తీసుకుంటారు.. వినియోగదారులకు న్యాయం చేస్తారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

సరైన తూకం జరిగేలా చూడాలి

జిల్లావ్యాప్తంగా తూనికలు, కొలతల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి సరైన పద్ధతిలో తూకం జరిగేలా చూసి వినియోగ దారులకు న్యాయం జరిగేలా చూడాలి. ఏళ్ల గడుస్తున్నా శాఖాపరమైన తనిఖీలు, పర్యవేక్షణలు లేకపోవడంతో తూకంలో మోసాలు పెరిగిపోయాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, పకడ్బందీగా పర్యవేక్షణ జరిపేందుకు తగిన చర్యలు చేపట్టాలి.

- జైపాల్, కొనుగోలుదారుడు సిద్దిపేట

కొక్కొండలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



కొక్కొండలో భగవద్గీత ప్రచారం నిర్వహిస్తున్న సేవాసమితి సభ్యులు

ములుగు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ములుగు మండలంలోని కొక్కొండ, సింగన్నగూడ గ్రామాల్లో త్రైత సిద్దాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఖమ్మం కమిటీ ఆధ్వర్యంలో భగవద్గీత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ త్రైత సిద్దాంత భగవద్గీత ద్వారా నిజమైన ఆత్మజ్ఞానం సంపాదించాలన్నారు. త్రైత సిద్దాంత భగవద్గీత శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానాన్ని తెలియజేస్తుందన్నారు. కర్మయోగం, భక్తియోగం, దైవ ధర్మాల ప్రకారం నడుచుకుంటే కర్మబంధనాల నుంచి ముక్తి పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీహెచ్ గిరి, ఎమ్మెస్ కుమార్, నర్సింహాచారి, ఎంవీఎస్ రావు, మధు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరుల జోలికి వస్తే సహించేది లేదు



సిద్దిపేటలో వడ్డెర సంఘం నాయకుల ర్యాలీ

సిద్దిపేట క్రైం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): వడ్డెరుల జోలికి ఎవరొచ్చినా సహించేది లేదని వడ్డెరసంఘం జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్, నాయకులు మారయ్య హెచ్చరించారు. మందపల్లి రోడ్డులో డీఎక్స్ఎన్ కంపెనీ వద్ద రోడ్డుపై వెళ్తున్న తమ ట్రాక్టర్‌ను ఆపి అకారణంగా తమపై మందపల్లి గ్రామానికి చెందిన గాంధీరెడ్డి అనే వ్యక్తి దాడి చేశారని వడ్డెర కులస్థులు ఆరోపించారు. ఈ మేరకు సిద్దిపేట టూ టౌన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ దాడికి పాల్పడిన వ్యక్తిపై చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు. ఈ మేరకు ఆదివారం వడ్డెర సంఘం నాయకులు సిద్దిపేటలో ర్యాలీ నిర్వహించారు. సిద్దిపేటలో చౌరస్తా నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అంబేద్కర్‌కు పూలమాలలు వేసి మీడియాతో వివరాలను వెల్లడించారు. ఈ మేరకు.. మేడిపల్లి గ్రామానికి చెందిన వడ్డెర కులస్థుడు కొంచెం రవి తన ట్రాక్టర్ పై గ్రానైట్ తరలిస్తుండగా గాంధీరెడ్డి అనే వ్యక్తి అడ్డుపడి దాడి చేయడమే కాకుండా ఇష్టారీతిగా బూతుమాటలతో దూషించాడని ఆరోపించారు. టూ టౌన్‌లో ఫిర్యాదు చేసిన వడ్డెర కులస్థులకు పలు బీసీ, దళిత సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. అకారణంగా దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షిప్తం

'ఛలో ఢిల్లీ'ని జయప్రదం చేయాలి

గజ్వేల్ రూరల్ నవంబరు9 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగ హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో నవంబర్ 26న నిర్వహించనున్న 'చలోఢిల్లీ' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి పిలుపునిచ్చారు. అదివారం గజ్వేల్‌లో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాలమానాడు జిల్లా ఉపాధ్యక్షుడు పాములపర్తి స్వామి, నీరుడి కుమార్, గజ్వేల్ మాలమహానాడు నాయకులు జంగం కాశి, నీరుడి సంపత్, పెంద్యాల మల్లేశం, కప్ప గణేష్, జంగ అరుణ్, ప్రభాకర్, జంగం పృధ్విరాజ్, ఆరేపల్లి భరత్, చంటి వంశీ, తదితరులుపాల్గొన్నారు.

జర్నలిస్టుల మండల కమిటీ ఏర్పాటు

నంగునూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండల జర్నలిస్టు అసోసియేషన్ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. గౌరవ అధ్యక్షుడిగా మహేందర్‌గౌడ్, మండల కమిటీ అధ్యక్షుడిగా బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులుగా సొప్పరి రాములు, పంగ రవి, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చేర్యాల తులసీదాస్, కోశాధికారిగా పంగ లింగం, సహాయ కార్యదర్శులుగా జంగిటి సత్యం, సిలివేరి కృష్ణ, కార్యవర్గ సభ్యులుగా రంగురాజు గౌడ్, పోలసాని సుధాకర్, చల్లారం రాజ శేఖర్ రెడ్డి, వనపర్తి శివను ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి న్యాలకొండ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

రేషన్ బ్యాగుల పంపిణీ



గౌరవెల్లిలో రేషన్ బ్యాగులను పంపిణీ చేస్తున్న నాయకులు

అక్కన్నపేట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గౌరవెల్లి గ్రామంలోని రేషన్ షాపులో ఆదివారం లబ్ధిదారులకు రేషన్ బ్యాగులను మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పొంద్రాల దాము, రేషన్ డీలర్ బైరగోని రాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్ధిదారులు రేషన్ బ్యాగులోనే బియ్యాన్ని తీసుకువెళ్లాలని సూచించారు. ఇందులో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కిష్టయ్య, నాయకులు బైరగోని శ్రీనివాస్ గౌడ్, ఓగులవేని రవీందర్ గౌడ్, నందారపు సంపత్, జంగపల్లి రాజవీరు, గొల్లపల్లి సదానందం, తదితరులున్నారు.

వైభవంగా రుక్మిణీ పాండురంగస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న వేదపండితులు

కంది, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) : సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని రుక్మిణీ పాండురంగస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఆలయ ధర్మకర్తలు దీపక్‌దేశ్‌ముఖ్, సునీల్ దేశ్‌ముఖ్ స్వామివారి కల్యాణం వైభవంగా జరిపించారు. ఈ కల్యాణాన్ని తిలకించేందుకు జిల్లావ్యాప్తంగా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు అన్నప్రసాద వితరణ చేశారు. సోమవారం గరుడ సేవ, మంగళవారం మధ్యాహ్నం పూర్ణాహుతి, అష్టదిక్పాలక బలిహరణ హోమం, రాత్రి రథోత్సవం, బుధవారం చక్రతీర్థం, నాగవెల్లి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్తలు వెల్లడించారు.

ముగిసిన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు





ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

సిద్దిపేట కల్చరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. సాధారణ ఎన్నికలకు ఏ మాత్రం తీసిపోకుండా ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. క్యూలైన్లు, బ్యాలెట్ బాక్సులు ఏర్పాటు చేశారు. మొత్తం 8,366 ఓట్లకు గానూ 4,758 ఓట్లు పోలయ్యాయి. 56.72 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ ఎన్నికల్లో 2 ప్యానెల్‌లో కలిపి 35 మంది పోటీల్లో ఉన్నారు. అధ్యక్ష పదవికి ఆరుగురు, ప్రధాన కార్యదర్శి పదవికి ముగ్గురు, ఉపాధ్యక్ష పదవికి 12 మంది, సహాయ కార్యదర్శి కోసం 14 మంది పోటీ పడ్డారు. పట్టణంలోని శారద నికేతన్ హైస్కూల్‌లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 4 గంటలకు పూర్తయ్యింది. ఆ లోపు క్యూలైనులో ఉన్నవారికి అవకాశం కల్పించారు.

'ఏఐ'ని మంచికి వినియోగించుకోవాలి



గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న విరాహత్‌అలీ

గజ్వేల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌ను మంచికి వినియోగించుకోవాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఖాజా విరాహత్‌అలీ అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో గజ్వేల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్-మీడియా అనే అంశంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా విరాహత్‌అలీ మాట్లాడుతూ... ఏఐ రెండువైపులా పదును గల కత్తిలాంటిదని, ఎలా ఉపయోగించుకుంటే అలాంటి ఫలితాలు వస్తాయన్నారు. మంచి కోసం మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఏఐపై అవగాహన సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో అన్ని రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు సురేందర్, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, నాయిని యాదగిరి, కృపాకర్‌రెడ్డి, కృష్ణ, బాల్‌నర్సయ్య, మునీర్, ఎల్లం, విజయరావు, చిన్న యాదగిరి, రమణారెడ్డి, నాగవెంకటరెడ్డి, పవన్, శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్, యాదగిరి, బాబు, బాలకృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.

యువతకు స్ఫూర్తి 'సారే జహాసే అచ్ఛా'



ఇక్బాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముస్లిం మత పెద్దలు

సిద్దిపేట కల్చరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఇక్బాల్ మినార్ వద్ద ఆదివారం 'సారే జహాసే అచ్ఛా' గీత రచయిత అల్లమా మహమ్మద్ ఇక్బాల్ 148వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్బాల్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిద్దిపేట ముస్లిం పెద్దలు అన్వర్ శరీఫ్, అబ్దుల్ హమీద్ మాట్లాడుతూ ఇక్బాల్ జయంతిని ప్రపంచ ఉర్దూ దినంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ఒక అద్భుతమైన కవి, రచయిత, రాజకీయనాయకుడు అని కొనియాడారు.

ఉర్దూ ఉనికిని కాపాడటానికి ఆయన కృషి అమోఘమన్నారు. అల్లమా ఇక్బాల్ రాసిన సారే జహాసే అచ్ఛా గీతం స్ఫూర్తిగా యువత ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఖుతుబ్, ఆరిఫ్ ముజఫర్, పాషా, జానీ, సాజిద్, కలీం తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపాదనలతో సరి

(5వ పేజీ తరువాయి)

దుబ్బాక-హబ్షీపూర్ రహదారిని మొదటి ప్రాధాన్యతగా తీసుకొని నిధులు అందించాలని కోరారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించడంతో, నవంబర్ 1న ఎమ్మెల్యే అధికారులతో సమీక్ష జరిపారు. ఈ రహదారి విస్తరణకు రూ. 40 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేయించారు. వీటిని ఆర్అండ్‌బీ అధికారుల ద్వారా ప్రభుత్వానికి పంపారు. దశాబ్దకాలంగా నాలుగు వరుసలుగా విస్తరించాలని పలుసార్లు ప్రతిపాదనలు పంపినా ఫలితం లేకుండా పోయింది. ఈసారైనా గుంతలమయంగా మారిన హబ్షీపూర్-దుబ్బాక రహదారి నాలుగు వరుసల రహదారిగా మారుతుందా? అని దుబ్బాక ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు.

యథేచ్ఛగా చెట్ల నరికివేత

(5వ పేజీ తరువాయి)

పట్టించుకోవడం లేదు. చెట్ల నరికివేత, కలప తరలింపు నిరోధానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

రైతులకే నిబంధనలు..!

రైతులు తమ పట్టా భూములలో చెట్లను నరికివేయాలనుకుంటే, ఫారెస్ట్, రెవెన్యూ కార్యాలయాల్లో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి. స్థలాన్ని పరిశీలించిన తర్వాత ఫారెస్ట్ అధికారులు, తహసీల్దార్ అనుమతి ఇస్తేనే రైతులు చెట్లను కొట్టుకునేందుకు అవకాశం ఉంటుంది. అయితే, అధికారులు సైతం ఈ నియమాలను పక్కన పెట్టి, దళారులతో కలిసి మామూళ్లు తీసుకుంటున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. సంబంధిత శాఖల అధికారులు స్పందించి, అనుమతులు లేకుండా చెట్లను నరికి వేస్తూ అక్రమంగా కలప తరలిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈ విషయంపై అటవీశాఖ రేంజ్ ఆఫీసర్‌ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు.

విద్యుత్ వైర్లను సరిచేసిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



రేబర్తిలో పొలంలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరి చేస్తున్న సిబ్బంది

మద్దూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): 'పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లు' అనే శీర్షికన ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. ఈ మేరకు వేలాడుతున్న వైర్లను బిగించి సరిచేశారు. వివరాల్లోకి వెళ్తే.. మద్దూరు మండలం రేబర్తి గ్రామానికి చెందిన బచ్చల నర్సింహులు అనే రైతు పొలంలో విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. కాగా వరికోత మిషన్‌తో పంటను కోసేందుకు వేలాడుతున్న విద్యుత్ వైర్లు అడ్డంకిగా మారాయి. ఈ విషయం ఆదివారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితం కావడంతో విద్యుత్ శాఖ ఏఈ అశోక్ స్పందించి సిబ్బందితో వేలాడే వైర్లను సరిచేయించి వరికోత మిషన్ పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా తగిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ.. రైతుల పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లు, పొలాల్లో వంగిపోయిన విద్యుత్ పోల్స్ ప్రమాదకరంగా మారిన ఇతరాత్రా సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాగా సమస్యను వెలుగులోకి తెచ్చి సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఆంధ్రజ్యోతితో పాటు విద్యుత్ అధికారులకు సదరు రైతు కృతజ్ఞతలు తెలిపాడు.

ఓపెన్‌జిమ్ ఆవరణలో మందుబాబుల ఆగడాలు





ఓపెన్ జిమ్‌లో చెల్లాచెదురుగా పడి ఉన్న గాజు సీసాల పెంకులు, గాజు పెంకుల భయంతో వ్యాయామం చేయకుండా మిన్నకుండిపోయిన వాకర్లు

చేర్యాల, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చేర్యాల పట్టణంలోని పెద్దచెరువు కట్టపైగల ఓపెన్ జిమ్ ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. నిత్యం మందుబాబులు మద్యం తాగడమే కాకుండా మద్యంబాటిళ్లను ధ్వంసం చేసి పగిలిన సీసా ముక్కలు, పొడిని ఫ్లోరింగ్‌పై పారబోస్తున్నారు. నిత్యం ఎంతో మంది వాకర్స్, మహిళలు చెరువు కట్టపై మార్నింగ్ వాక్ చేస్తుండటంతో పాటు ఓపెన్ జిమ్ పరికరాలను వినియోగిస్తూ వ్యాయామం చేస్తున్నారు. ఈ క్రమంలో రాత్రిపూట మందుబాబులు జిమ్ ఫ్లోరింగ్‌పై కూర్చుని మద్యం తాగడమే కాకుండా మద్యం బాటిళ్ల ముక్కలు, గ్లాసులు, సిగరేట్ ముక్కలు పారబోయడంతో ఇబ్బందులుపడుతున్నారు.

ఈవిషయమై ఎవరూ పట్టించుకోకపోవడంతో పలు సందర్భాలలో వాకర్స్ చీపురుతో శుభ్రం చేసుకుంటున్నారు. అయినప్పటికీ మందుబాబుల ఆగడాలు నిత్యకృత్యం కావడంతో వ్యాయామం చేయడానికి వాకర్స్ తంటాలుపడుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి మందుబాబులు ఓపెన్‌జిమ్ ఆవరణలో మద్యం తాగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బీడీ కార్మికులకు రూ.4,016 పెన్షన్ ఇవ్వాలి



మాట్లాడుతున్న బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాలస్వామి

సిద్దిపేట అర్బన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): బీడీ కార్మికులకు కొత్త బీడీ పెన్షన్ రూ.4,016 మంజూరు చేయాలని బీడీ కార్మికులకు కనీస వేతనాలు జీవో విడుదల చేయాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గోపాలస్వామి అన్నారు. ఆదివారం సిద్దిపేటలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా 4వ మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 నుంచి 2016 సంవత్సరం వరకు కట్ ఆఫ్ తేదీని ఉపసంహరించుకొని బీడీ కార్మికులందరికీ జీవన భృతి అందించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐ డబ్బులు కట్ అయినా ఎటువంటి ఉపయోగం లేదని, సిద్దిపేటలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సుమారు 70వేల మంది బీడీ కార్మికులు ఉన్నప్పటికీ ఈఎస్ఐ డబ్బులు పూర్తిగా నిర్వీర్యం అవుతున్నాయన్నారు. ఈ మహాసభలలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్, యూనియన్ జిల్లా కోశాధికారి శోభ, క్రాంతి, రాజు, శ్రీనివాస్, కవిత, వసంత, షఫీ, నర్సింలు పాల్గొన్నారు.


మర్మాములలో పడకేసిన పారిశుధ్య పనులు



సొంతంగా డీజిల్ పోయించుకుని చెత్తను తరలిస్తున్న గ్రామస్థులు

మద్దూరు, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామపంచాయతీ సెక్రటరీ మెటర్నిటీ లీవ్‌పై వెళ్లగా మరో గ్రామపంచాయతీ సెక్రటరీకి ఇన్‌చార్జిగా బాధ్యతలను అప్పగించారు. సరైన పర్యవేక్షణ లేక గ్రామంలో రెండు మాసాలుగా పారిశుధ్య పనులు నిలిచిపోయాయని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామస్థులు స్వయంగా ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వర్షాలతో పారిశుధ్య పనులు కుంటుపడి దోమలతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయినా పట్టించుకునేవారే లేరని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జీపీ ట్రాక్టర్ మరమ్మతులకు గురైందని అధికారులకు సమాచారమందించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. గ్రామంలో పారిశుధ్య లోపంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ట్రాక్టర్‌కు మరమ్మతులు జరిపించి గ్రామంలోని పలు కాలనీల్లో, రోడ్ల వెంట పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయమై ఇన్‌చార్జి పంచాయతీ సెక్రటరీ అశోక్ మాట్లాడారు. ట్రాక్టర్‌కు మరమ్మతులు జరిపించి పారిశుధ్య పనులు కొనసాగిస్తామని తెలిపారు.

మానవత్వం చాటుకున్న ఆటో డ్రైవర్



బాధిత మహిళలకు పర్సును అందజేస్తున్న పోలీసులు

సిద్దిపేట క్రైం నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట పట్టణానికి చెందిన మల్లమ్మ తీర్థయాత్రలకు వెళ్లడానికి సిద్దిపేట పాత బస్టాప్‌కు వెళ్తున్న సమయంలో పర్సు జారి పడిపోయింది. అదే సమయంలో హైదరాబాదు నుంచి సిద్దిపేటకు వచ్చిన సింహాచలం అనే ఆటో డ్రైవర్‌కు పర్సు దొరకడంతో పక్కనే ఉన్న ట్రాఫిక్ పోలీసులకు అందజేశాడు. ఆ పర్సులో ఉన్న ఫోన్‌కు వచ్చిన కాల్స్ ఆధారంగా సంబంధిత మహిళలకు పర్సు అందజేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌ను స్థానికులు, పోలీస్ సిబ్బంది ప్రశంసించారు.

జాబ్‌మేళాలో ఇందిరానగర్ స్టూడెంట్స్ ఎంపిక

సిద్దిపేట కల్చరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో జరిగిన వొకేషనల్ జాబ్‌మేళాలో సిద్దిపేట ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు పూర్వ విద్యార్థులు ఎంపికయ్యారు. ఇందిరానగర్ స్కూల్ స్టూడెంట్స్ నరేష్, రాంచరణ్ టాటా మానిఫాక్చరింగ్ కంపెనిలో వొకేషనల్ సెక్టార్‌లోని జాబ్‌కు ఎంపికయ్యారు.